



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం, 26 ఆగష్టు 2025 : పేజీలు 08


# అనంతగిరిని అభివృద్ధి చేయడమే లక్ష్యం

## : మంత్రి జూపల్లి కృష్ణారావు



వాచ్ టవర్‌పై ప్రకృతి అందాలను వీక్షిస్తున్న మంత్రి జూపల్లి, కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 25)**ః అనంతగిరి పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ మరియు సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వికారాబాద్ జిల్లాకు మంత్రి చేరుకున్నందున జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణ రావు అనంతగిరి హరిత రిసార్ట్స్ అనంతగిరి వ్యూ టవర్ ప్రాంతాన్ని ప్రత్యేకంగా సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ... హరిత హోటల్‌ను పైలెట్ ప్రాజెక్ట క్రింద పరిగణిస్తూ వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు అప్పగించినట్లు తెలిపారు. ప్రైవేట్ రిసార్ట్స్ అందించే సౌకర్యాలకు ఏమాత్రం తగ్గకుం డా హరిత హోటల్‌ను ఆధునిక సౌకర్యాల తో అభివృద్ధి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. వచ్చే టూరిస్టులకు సౌకర్యం కల్పించాలని నిరుద్యోగ యువతీ యువకు లకు ఉపాధి కల్పించాలని, హ్యాండ్ ఓవర్ చేసి వచ్చే టూరిస్ట్‌లకు మంచి ఆహారం, అత్యాదునిక సౌకర్యాలను కల్పించాలని, యువతీ యువకులకు ఉపాధి కల్పించే విధంగా హరిత హోటల్ ను అప్పగించడం జరుగుతుందని ఆయన అన్నారుఈ అభివృద్ధి ద్వారా వికారాబాద్ మరియు పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించడంతో పాటు, ప్రభుత్వానికి ఆదాయము చేకూర్చే విధంగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి తోడ్పడతాయని ఆశాభావం వ్యక్తం చేసారు. జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకొని, హరితహోటల్‌ను అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. పర్యాటక దృష్టిలో వికారాబాద్‌కి ఉన్న ప్రత్యేకతను ఉపయోగించుకొని, అనంతగిరి పర్వతాల అందాలు, హరిత రిసార్ట్స్ సౌకర్యాలు, వ్యూ టవం కు ఆకర్షితులవుతారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, టూరిజం ఈడి ఉపేందర్ రెడ్డి, డిఇ హనుమంత్ రెడ్డి, కాంట్రాక్టర్ ప్రసాద్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మొక్కల గురించి వివరిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

## ముఖ చిత్రం ద్వారా
# పెన్షన్ల పంపిణీ

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



పోస్టుమ్యాన్‌లకు ఫోన్‌లను అందజేస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

**వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 25)**ః జిల్లాలో ఉండే పెన్షన్ దారులకు ముఖ చిత్రం ద్వారా పెన్షన్ అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం సమీా కృతకార్యాలయాల సముదాయంలో సమావేశం హాలు నందు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లకు మొబైల్ ఫోన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 194 మంది బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లను ఎంపిక చేయడం జరిగిందని, విరందరికి మొబైల్ ఫోన్‌లు అందించడం జరుగుతుందన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు అందించే ఆసరా పెన్షన్ లకు సంబందించి మొబైల్ ఫోన్ సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. మొబైల్ ఫోన్‌తో పెన్షన్ దారుల యొక్క ముఖ చిత్రాన్ని ఫోటో ద్వారా పెన్షన్ అందించేందుకు సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హార్స్ చౌదరి, డిఆర్‌డిఓ శ్రీనివాస్, అడిషనల్ డిఆర్ డి ఓ సెర్ఫ్ నర్సిములు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## రెండు పడక గదుల
# సముదాయాల తనిఖీ

- లబ్ధిదారులకు అన్ని మౌలిక వసతులు కల్పించాలి
- జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశాలు



2బీహెచ్కే సముదాయాలలో అధికారులని అడిగి సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్

**షామీర్‌పేట, మేజర్ న్యూస్, ఆగస్టు 25:** రెండు పడక గదుల (2బీహెచ్‌కే) గృహ సముదాయాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం షామీర్‌పేట మండలంలోని మురహరిపల్లి గ్రామంలో 2బీహెచ్‌కే గృహ సముదాయాలను అదనపు కలెక్టర్ రాధికా గుప్తాతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ అధికారులకు తగిన నీటి వసతులు కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే అటవీ అనుమతుల్లో వస్తున్న జాప్యాన్ని ఉన్నతాధికారులతో సంప్రదించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. లబ్ధిదారులతో ముఖాముఖీ మాట్లాడిన కలెక్టర్, సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రహారి గోడ అవసరమని లబ్ధిదారులు వినతిపత్రం సమర్పించగా, కలెక్టర్ వెంటనే స్పందించి అవసరమైన నివేదికలను

మిగతా 3లో



## యూరియా కోసం
# రోడ్ ఎక్కిన మర్పల్లి రైతులు

**మర్పల్లి, మేజర్‌న్యూస్ (ఆగష్టు25) :** యూరియా లభించడం లేదనీ మర్పల్లి మండల రైతులు సోమవారం రొడ్డెక్కి ధర్నాకు దిగారు. రొడ్డు పై ధర్నాకు రైతులు దిగడంతోపలువాహాన చోదకులు ఇబ్బందులకు గురైనారు. గత వారం రోజుల నుండి యూరియా కోసం షాపుల చుట్టూ తిరిగి తిరిగా ఆగ్రహంతో రైతులు సోమవారం ధర్నాకుదిగారు. మర్పల్లి మండలంలో రైతుల యూరియా కోసం ధర్నాకు దిగారు.

కనీసం పంటల కు అనుగునంగా ఎరువులు వేస్తే తప్పా పంటలు పండ వని రైతులకు ప్రభూత్వం కనీసం రసాయనికి ఎరువులు సైతం అందివ్వక పోవడం విడ్డూరంగ ఉందనీ పలువరు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూన్నారు. కావాలి కావాలి యూరియా కావాలంటూ రైతులు నినాదాలూ చేస్తూ రొడ్డుకు అడ్డంగా కూర్చుని ధర్నాకు దిగారు అధికారులు స్పందించి యూరియాను సరాఫరా ఏయాలనీ కొందరు రైతులు కోరుతున్నారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 25):** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మహిళా సంఘాల సభ్యులు వినియోగించుకోవాలని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పోరేట్ జనరల్ మేనేజర్ ఎడి శ్రీనివాస్ అన్నారు. సోమవారం అలియాబాద్ మున్సిపాలిటిలోని ఎన్ పీఆర్ గార్డెన్లో మూడు నెలల ఆర్థిక సమగ్రత సాంద్రకారణ ప్రచారంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని ఆలియాబాద్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం హైద్రాబాద్ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పోరేట్ జనరల్ మెనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతిలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై బ్యాంక్ సిబ్బందితో అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఈ సమావేశానికి వచ్చిన మహిళలు ఇక్కడ జరిగిన విషయాలను మరికొంత మందికి చేరవేయాలని సూచించారు. ప్రతి కుటంబంలో ప్రతి ఒక్కరికి బ్యాంక్ ఖాతా ఉండాలని గత పదిహేను సంవత్సరాల నుంచి భారత ప్రభుత్వం జనధన్ ఖాతలను ప్రారంబించిందన్నారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరు యుపిఐ నుంచి డబ్బులను ట్రాన్స్ఫర్ చేస్తున్నారని చెప్పారు. బ్యాంక్లో ప్రతి ఒక్కరు తమ బ్యాంక్ ఖాతాలకు సంబందించి కేవైసిని తప్పకుండా చేయించుకోవాలని చెప్పారు. ఖాతాదాదుడు తమ బ్యాంక్ అకౌంట్లో రూ. 236 లను ఉంచుకోవాలని ఈ డబ్బులు బీమాకు దోహదపడుతాయని సూచించారు. ఎల్ డీ ఎం శివప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన అటల్ పెన్షన్ యోజన వంటి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు రూ.5. 36లక్షల చెక్కులను పంపిణీ చేశారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన ఉండాలి

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబరాబాద్ సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. అ నుమానితులు కాల్ చేస్తే బ్యాంక్ వివరాలు, తదితర వాటిని తెలియజేయవద్దని అన్నారు. ఫోన్ లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీయం, ఫోన్ పే, గూగుల్ పే, ఈ కేవైసీ అప్డేట్ వివరాలు అడిగితే చెప్పకూడదని సూచించారు . సైబర్ నేరాలకు గురైనపుడు 1930 టోల్ ఫ్రీ నెంబరుకు వెంటనే డయల్ చేసి ఫిర్యాదు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో హైదాబాద్ జోనల్ హెడ్ ధారాసింగ్ నాయక్, రీజనల్ హెడ్ దిలీప్ కుమార్ భరన్వాల్,ఆర్ ఐ విడియం రెహ్మాన్, మున్సినల్ మేనెజర్ శ్రీనివాస్,బ్రాంచ్ మేనేజర్ మాధురి, రీజినల్ మార్కెటింగ్ చీఫ్ మేనేజర్ ఉమాజానకి, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల న్యాయపరమైన హక్కుల పరిరక్షణకు ధీర పోరాటం

## - సెప్టెంబర్ 1న సిపీఎస్ విద్రోహ దినం



మేడ్చల్, జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్ట్ 25): మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు మరియు తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ బి. రవి ప్రకాష్ అధ్యక్షతన జిల్లా ఉద్యోగుల అత్యవసర సమావేశం సోమవారం కలెక్టరేట్ లోని ఉద్యోగుల మీటింగ్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా సెంట్రల్ యూనియన్ పిలుపు మేరకు రాబోయే సెప్టెంబర్ 1న CPS విద్రోహ దినం ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (CPS) రద్దు చేసి పాత పెన్షన్ విధానం (OPS) పునరుద్ధరిం చాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఉద్యోగుల భవిష్యత్తును చీకట్లోకి నెడుతున్న సిపీఎస్ అన్యాయమని, దమన కరమని నాయకులు స్పష్టం చేశారు.

నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ జేఏసీ పిలుపు మేరకు జరగబోయే ఈ విద్రోహ దినం చారిత్రాత్మక ంగా నిలవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి సీపీఎస్ ఉద్యోగి తప్పనిసరిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన సీపీఎస్ రద్దు హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాట తప్పితే ఉద్యోగులు తీవ్రమైన ఆందోళనకు దిగుతారని హెచ్చరించారు. పెన్షన్ అనేది ఉద్యోగుల న్యాయస మ్మత హక్కు, దానిని వంచనతో లాక్కోవడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.

జిల్లా జేసీ నాయకులు సెప్టెంబర్ 1న కలెక్టరేట్ కార్యాలయం వద్ద నల్ల దుస్తులు ధరించి నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. అనంతరం సాధన పోరాట మహాధర్నాలో శక్తివంతంగా పాల్గొనాలని సూచించారు. పురుషులు నల్ల షర్టులు లేదా టీ-షర్టులు, మహిళలు నల్ల చీరలు లేదా చురీదార్లు ధరించాలని కోరారు.

అదే రోజున హైదరాబాద్‌లోని తెలుగు లలిత కళాతోరణంలో పెన్షన్ విద్రోహ దిన మహాసభ విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. సీపీఎస్ పూర్తిగా రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించేవరకు ఈ పోరాటం ఆగదని, ఇది ఉద్యోగుల అఖండ ఐకమత్య పోరాటమని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి భరత్ కుమార్, నాగరాజ్ (కలెక్టర్ యూనిట్ అధ్యక్షుడు/ కార్యదర్శి), కార్తీక్–కిషోర్, కోశాధికారి లింగాల అక్షయ్ కుమార్, సంయుక్త కార్యదర్శి చంద్రకాంత్, ప్రచార కార్యదర్శి ఉమాకాంత్, కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి, ఆర్. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల కొడంగల్ నియోజకవర్గ కమిటీ ఎన్నిక



**కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 25):** కొడంగల్ నియోజకవర్గ ప్రైవేట్ పాఠశాలల కమిటీని ఎన్నుకున్నారు. సోమవారం కొడంగల్‌లో తెలంగాణ రికగ్నైయిజ్డ్ స్కూల్ మేనేజ్‌మెం అసోసియేషన్ (టీఆర్ఎస్‌యంఏ) ఆధ్వర్యంలో నియోజకవర్గ అధ్యక్షుడిగా మసూద్ అలీ, ఉపాధ్యక్షులుగా రమేశ్‌గౌడ్, రవి, ప్రధాన కార్యదర్శిగా రాఘవేందర్‌యాదవ్, జాయింట్ కార్యదర్శిగా సుధాకర్, ట్రెజరర్‌గా మైపాల్, సభ్యులుగా రాజేందర్, నర్సిములు, నవీన్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. అదే విధంగా జిల్లా ఉపాధ్యక్షుడిగా వీరేందర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా డేవిడ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీఆర్ఎస్‌యంఏ కమిటీ మెంబర్ నాగయ్య, ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌లు బ ్స ్వ ం ా జ ్ , డీవీ.నరేశ్‌రాజ్, జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, అడ్వైయిజర్ వేణుగోపాల్, వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్, తిరుమలయ్య, జిల్లా కమిటీ సభ్యులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన అర్జీలను స్వతరమే పరిష్కరించాలి

**● జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా**



ధరకాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్‌లు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 25):** జిల్లాలో ప్రజలు సమర్పిస్తున్న దరఖాస్తులను ఆలస్యం లేకుండా, క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను ఆమె, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఎల్.బి. హరిప్రియలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 95 దరఖాస్తులు అందాయని, వీటిలో ఇందిరమ్మ ఇండ్లు (హౌసింగ్), మున్సిపాలిటీ, పెన్షన్లు, రెవెన్యూ, మెడికల్, వ్యవసాయ శాఖలు తదితర విభాగాలకు చెందిన సమస్యలు ఉన్నాయని తెలిపారు. అన్ని దరఖాస్తులను ఎండార్స్‌మెంట్ చేసి సంబంధిత శాఖలకు పంపిణీ చేయడంతో పాటు, జాప్యం లేకుండా పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. హైదరాబాద్ ప్రజాభవన్‌లో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ ద్వారా వచ్చిన దరఖాస్తుల పురోగతిని కూడా ఆమె సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న ఆర్జీలను వేగంగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి యొక్క ప్రధాన లక్ష్యం ప్రజల సమస్యలను పరిష్కరించడమేనని పేర్కొంటూ, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదులను శ్రద్ధగా స్వీకరించి పరిష్కరించడం అధికారుల బాధ్యత అని రాధిక గుప్తా తెలిపారు. అలాగే తిరస్కరించిన దరఖాస్తులపై తప్పక రిమార్కులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మేడ్చల్ పట్టణంలో ఆర్యవైశ్య ఐక్యవేదిక



**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 25):** మేడ్చల్ పట్టణంలోని ఓ హెూటల్‌లో గ్రేటర్ ఆర్యవైశ్య బిజినెస్ లీడర్స్ సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని జీవిబిఎల్ బ్రాండ్ అంబాసడర్, వైశ్య రత్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీవిబిఎల్ సీఈఓ రాజశేఖర్ మంచి, జీవిబిఎల్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జిల్లా ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు వ్యాపార రంగాల్లో మరింత అభివృద్ధి చెందేందుకు కొంపల్లి, అల్వాల్, మేడ్చల్ ప్రాంతాల వ్యాపారులను ఒక వేదికపైకి తీసుకువచ్చి సమావేశాన్ని విజయవంతం చేసిన లింగా కృష్ణమూర్తి గారిని అభినందించారు. మేడ్చల్ ప్రాంతంలో 'మంత్ర' పేరుతో 15 రోజుల్లో ఒక చాప్టర్‌ను ఏర్పాటు చేయనున్నామని, 2026 నాటికి ఆంధ్ర%–%తెలంగాణ రాష్ట్రాల్లో 30 చాప్టర్ల ద్వారా 2000 మంది ఆర్యవైశ్య వ్యాపారులను ప్రోత్సహించడమే జీవిబిఎల్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనంతరం లింగా కృష్ణమూర్తి గారిని శాలువాతో సన్మానించారు. "పిలిచిన వెంటనే సమావేశానికి హాజరై విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు" అని లింగా కృష్ణమూర్తి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తడిశెట్టి క్రాంతి కుమార్, బజ్జూరి సంతోష్‌తో పాటు మేడ్చల్, కొంపల్లి, అల్వాల్ ప్రాంతాలకు చెందిన అనేకమంది ఆర్యవైశ్య వ్యాపారులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రజా సమస్యలు, డబుల్ బెడ్ రూమ్ గృహ సముదాయాల సమస్యలు పరిష్కరించాలి

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సిపిఎం జిల్లా పార్టీ**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 25):** మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ వద్ద సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డికు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎస్.రమ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ధర్నా కార్యక్రమం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జె.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నాణ్యత లోపాలు, పైకప్పులు కారడం, పెచ్చులు ఊడిపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. తాగునీరు, రవాణా సదుపాయాలు లేకపోవడం దారుణమని పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న ఇండ్లను వెంటనే లబ్ధిదారులకు ఇవ్వకపోతే ఇళ్ల తాళాలు పగులగొట్టే కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు.

మహిళలకు ప్రతినెల రూ.2,500, ఉచిత గ్యాస్, నిరుద్యోగ భృతి, పెన్షన్ పెంపు వంటి వాగ్దానాలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే గతంలోలా ప్రజలు ఈ ప్రభుత్వాన్నీ గద్దె దింపుతారని హెచ్చరించారు. రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎస్.రమ మాట్లాడుతూ, జిల్లాలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీల వద్ద సౌకర్యాలు లేకపోవడం ఆందోళనకరమని, ప్రభుత్వం కేవలం ఉపన్యాసాలకు పరిమితమైందని విమర్శించారు. పెన్షన్ మొత్తాన్ని రూ.6 వేల వరకు పెంచాలని, ఖాళీగా ఉన్న ఇండ్లను వెంటనే అర్హులైన పేదలకు కేటాయించాలని కోరారు.




జిల్లా కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ, ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలని, స్థానికులకు 10 శాతం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి కేటాయించాలని సూచించారు. పెన్షన్లను పెంచి అర్హులందరికీ మంజూరు చేయాలని కోరారు.

అలాగే, మేడ్చల్‌లో డిగ్రీ కళాశాల, ప్రతి మండలంలో జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆల్వాల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని పూర్తి చేసి ప్రారంభించాలని కోరారు. జవహార్ నగర్ డంపింగ్ యార్డును తొలగించి, పర్యావరణ పరిరక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

డబుల్ బెడ్ రూమ్ గృహ సముదాయాల్లో మరమ్మతులు, రోడ్లు, బస్సు సౌకర్యం, రేషన్ షాపులు, అంగన్వాడీ సెంటర్లు, పాఠశాలలు, బస్తీ



దవాఖానాలు, సీసీ కెమెరాలు, నీటి పైపులైన్లు, డ్రైనేజీ లైన్ విస్తరణ, చెరువుల మరమ్మతులు, షాపింగ్ కాంప్లెక్సు వంటి సమస్యలను పరిష్కరించాల్సిందిగా వారు స్పష్టంచేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జె.చంద్రశేఖర్, పి.సత్యం, ఎ.అశోక్, ఐ.రాజశేఖర్, ఎన్.శ్రీనివాస్, రాథోడ్ సంతోష్, ఎం.నరేష్, లింగస్వామి, లక్ష్మణ్, ఎం.శంకర్, వెంకన్న, గణేష్, నర్సింగ్ రావు, కిష్టప్ప, ఆంజనేయులు, మంగ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ నుంచి అందని రేషన్ డీలర్లకు కమిషన్

- వెంటనే కమిషన్ డబ్బులు అమలు చెయ్యాలని ఉప తాహసిల్దార్ నరసింహులు వినతి పత్రం అందజేత

**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 25)**: దోమ మండల పరిధిలోని వివిధ గ్రామాల రేషన్ డీలర్లు సోమవారం నాడు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఉప తాసిల్దార్ కు నర్సింలుకు కమిషన్ రావాలంటూ దోమ మండల రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటయ్య వినతి పత్రం అందజేయడం జరిగింది. వచ్చే ఆగస్టు వరకు పేదలకు పిడిఎఫ్ రేషన్ బియ్యాన్ని పంపించేసిన ప్రభుత్వం నుంచి రావలసిన కమిషన్ కోసం ఎదురుచూస్తున్నామన్నారు. ఈ ఏడాదిమార్చి నెల వరకే ప్రభుత్వం కమిషన్ అందజేసిందికానీ ఏప్రిల్ నెల నుంచి ఇవ్వకపోగా జూన్ నెలలో ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యాన్ని పేదలకు పంపిణీ చెయ్యడం జరిగింది అని ఇప్పటికి ఐదు నెలల కమిషన్ బకాయిలు పెండింగ్లో ఉంది అని ఉప



తాహసిల్దార్ నరసింహులు కు రేషన్ డీలర్ కమిషన్లు ఉన్నత అధికారులకు దృష్టికి తీసుకెళ్లి మాకు రావాల్సిన కమిషన్ డబ్బులు అదేవిధంగా దోమ మండల రేషన్ డీలర్ సంఘం అధ్యక్షులు వెంకటయ్య కోరారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ కమిషన్ 140 నుంచి 300 వరకు పెంచాలని వారు కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కమిషన్ల పెంపుపై హామీ ఇచ్చింది ప్రతి రేషన్ డీలర్‌కు నెలకు 5000 వేలరూపాయలు చొప్పున గౌరవ వేతనం కూడా ఇస్తామని చెప్పింది. ఇప్పటివరకు అమలు కాలేదని తెలియజేశారు. ప్రభుత్వం నుంచి మాకు రావలసిన కమిషన్ అందే విధంగా కృషి చెయ్యాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు ప్రకాష్,చిన్నయ్య, గోవర్ధన్, సత్యయ్య. నరేందర్, కృష్ణ, శీను, ఆంజనేయులు, తదితరులు పాలుగోన్నారు.

# రెండు పడక గదుల సముదాయాల తనిఖీ

మొదటిపేజీ తరువాయి...

సిద్ధం చేసి సమర్పించాలని ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ, “కరెంట్‌తో పాటు ఇంకా మిగిలి ఉన్న పనులన్నీ త్వరితగతిన పూర్తి చేసి, లబ్ధిదారులకు అన్ని మౌలిక వసతులు అందించాలి” అని స్పష్టంగా సూచించారు. అనంతరం నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి సమీపంలో నిర్మించిన రెండు పడక గదుల సముదాయాలను కూడా కలెక్టర్ పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రమణమూర్తి, షామీర్‌పేట తహశీల్దార్ యాదగిరి రెడ్డి, అటవీ, విద్యుత్, ఆర్అండ్‌బి, మిషన్ భగీరథ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి..

- యాలాల పీహెచ్‌సీ వైద్యాధికారిణి డా.రుబీయా నాజ్




**యాలాల మేజర్ న్యూస్ :(ఆగస్టు 25)** మండలం పరిధిలోని జుంటుపల్లి గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని టీబీ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పడాలని యాలాల పీహెచ్‌సీ వైద్యాధికారిణి డా.రుబీయా నాజ్ తెలిపారు.సోమవారం జుంటుపల్లి గ్రామంలో వైద్య సిబ్బంది టిబి ముక్త్ భారత్ అభియాన్ వందరోజుల ప్రణాళికలో భాగంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. టీబీ వ్యాధి పూర్తిస్థాయి నివారణకు ప్రభుత్వం ప్రత్యేకంగా కార్యక్రమం నిర్వహించి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.టీబీ వ్యాధికి సంబంధించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆకలి మందగించడం,బరువు తగ్గడం, చెమటలు పట్టడం,గొంతు భాగంలో గడ్డలు ఏర్పడడం తదితర లక్షణాలు టిబి వ్యాధికి సంబంధించి ఉంటాయని అటువంటి వారు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించుకుని చికిత్సలు నిర్వహించుకోవాలని సూచించారు. యాలాల పీహెచ్‌సీలో ఉచితంగా టీబీ పరీక్షలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. వైద్య శిబిరంలో మొత్తం 57 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఇందులో ఎవరికైనా వ్యాధి నిర్ధారణ కాబడినట్లు గుర్తించబడితే వారికి ఉచితంగా మందులతో పాటు పౌష్టిక ఆహారం ప్రతినెల రూ. 1000 బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని కోరారు.టిబి వ్యాధిని నివారించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు.ఈ వైద్య క్యాంపులో పిహెచ్‌ఎన్ విజయ సుశీల ఎంఎల్‌హెచ్‌బీ వైద్యులు వైష్ణవి,తుల్జారాం ల్యాబ్ టెక్నీషియన్ భారతి వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్ రహత్ ఏఎన్ఎంలు పుణ్యవతి వనిత తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు ఇండ్లు, రోడ్లు, పంటలు, దెబ్బతిన్నాయని ఉప తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేత




**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 25)**: రాష్ట్రబీజేపీ పార్టీ ఆదేశాల మేరకు దోమ మండల పరిధిలో ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు కారణంగా రోడ్లు ధ్వంసంఅయ్యాయని,వర్షానికి కూలిన ఇండ్లు, ఇల్లు లేని వారికి కొత్త ఇండ్లు మంజూరు చెయ్యాలని వర్షానికి దెబ్బతిన్న పంటలు రైతులకు నష్టపరిహారం అందించాలని, వర్షానికి దెబ్బతిన్న రోడ్లను బాగు చేసి సమస్యలను పరిష్కరించాలని దోమ అంబేద్కర్ విగ్రహం నుండి తాహసిల్దార్ కార్యాలయం వరకు భారీగా ర్యాలీగా బయలుదేరి మండలంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని దోమ మండలబీజేపీ అధ్యక్షులు బొంగు మల్లేశం బీజేపీ శ్రేణులతో కలిసి తాహసిల్దార్ కార్యాలయం కి వెళ్లి ఉప తహసీల్దార్ నర్సింలుకు వినతి పత్రం అందించడంజరిగింది. ముఖ్యంగా దోమ మండల కేంద్రం నుండిఅయినాపూర్,మోత్కూర్, రాకొండ తాండ లింగన్ పల్లి,మల్లేపల్లి రోడ్ల సమస్య, గొడగొనిపల్లి, గంజిపల్లి నూతన కలవర్ట్ నిర్మించాలని అదేవిధంగా ఇటీవల కురిసిన అతి భారీ వర్షాల కుపంటలుదెబ్బతిన్నాయి. నష్టపోయిన రైతులకి నష్టపరిహారం అందే విధంగా మరియు వర్షం దాటికి కూలి పోలిన ఇండ్లు బాధితులకు కొత్త ఇండ్లను మంజూరు చెయ్యాలని అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారం చూపేవిదంగా చొరవ తీసుకోవాల్సిందిగా వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో దోమ మండల మాజీ అధ్యక్షులు పోరాల అనంతయ్య,ప్రధాన కార్యదర్శులు ప్యాట అశోక్ కుమార్, దోమ నర్సింలు, ఉపాధ్యక్షులు బోయిని బాబు, ఏన్ సత్యం, కార్యకర్తలు పుట్టి ఆంజనేయులు, వి. రవీందర్,ఇలావోణీ శివ కుమార్, ప్రకాష్, శ్రీధర్, శ్రీకాంత్,శ్రీశైలం యువనాయకులు తదితరులు పాల్గొనటం జరింగింది.

# గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి



● నిర్వాహకులకు అవగాహన సదస్సు
● దారూర్ సీఐ రఘురాములు

కోట్ పల్లి మేజర్ న్యూస్(ఆగస్టు 25): కోట్ పల్లి మండల పరిధిలో గణేష్ మండప నిర్వాహకులు గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ఉత్స వాలు జరుపుకోవాలని దారూర్ సీఐ రఘురాములు ఎస్ఐ శైలజ పేర్కొన్నారు. కోట్ పల్లి మండలం పరి ధిలోని మండప నిర్వాహకులతో సోమవారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో సమావేశం నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ..... వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకుని వారు అన్ని వివరాలతో సంబంధి త పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమ తి తీసుకోవాలరు. వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం, విగ్రహాలకు జియో టాపిక్ చేస్తామని, నిమజ్జన సమయంలో ఇలాంటి అవంతరాలు జరగకుండా శోభాయాత్ర సాఫీగా సాగేలా పర్యవేక్షిస్తామన్నారు గణపతి మండ పాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మండప కమిటీ అధ్యక్షులు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలన్నారు. గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, నిరంతరం నిఘ ఉంటుం దని, ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. పాయింట్ బుక్ ఏర్పాటు చేసి, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుందన్నారు. మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలు, జూదాన్ని ఇంచరాదన్నారు. గణేశుని మండపాల వద్దకు మద్యం సేవించి రాకుండా కమిటీ నిర్వాహకులు చూసుకోవాలన్నారు. ప్రతి మండపం వారు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకూడదని, విద్యుత్ కలెక్షన్లు, లైట్లు ఏర్పాటుకు నాణ్యమైన వైర్లను, పరికరాలను వినియోగించుకోవాలన్నారు. ట్రాఫిక్‌కు ఇటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు. పోలీసులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని అన్నారు.

# నిందితుడిని నడిరోడ్డుపై ఉరితీయాలి : ప్రజాసంఘాల డిమాండ్

**పూడూర్ ,మేజర్ న్యూస్ (ఆగస్టు 25):**
స్వాతిని కిరాతకంగా హత్య చేసిన నిందితుడు మహేందర్ రెడ్డిని కఠినంగా శిక్షించాలని పలువురు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా కామారెడ్డి గూడ గ్రామంలో జరిగిన ఘటనలో భాగంగా పూడూర్ మండల బహుజన నాయకులు చిన్న నారాయణ, భీమయ్య లు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ..మహిళలు ఆట వస్తువులు కాదని ఆడపిల్లల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు కావాలని అన్నారు. చిన్నారులపై,మహిళలపై హత్యలు అత్యాచారాలు జరగడం దారుణం అన్నారు.ఇలాంటి వ్యక్తులను నడిరోడ్డుపై ఉరితీయాలని డిమాండ్ చేశారు.సమాజంలో జరుగుతున్న అసాంఘిక,చట్ట వ్యతిరేక కార్యకలాపాలను రూపుమాపాలని తెలిపారు. ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలకు భద్రత కరువైందని ఆరోపించారు.ప్రేమ పేరుతో వంచించి హత్య చేసిన మహేందర్ రెడ్డి కి ఉరే సరైన శిక్ష అని అన్నారు.నిండు నూలాలు అని కనికరం లేకుండా భార్యని హత్య చేసి శరీర భాగాలను వేరుచేసిన వ్యక్తిని జాప్యం చేయకుండా వెంటనే ఉరితీయాలని తెలిపారు.
అపరిచిత వ్యక్తుల పట్ల మహిళలు జాగ్రత్తగా ఉండాలన్నారు.కాలేజీల్లో ఆఫీసుల్లో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను కుటుంబ సభ్యులతో స్నేహితులతో పంచుకోవాలని లేదంటే 100 డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని



అన్నారు.ఒక కుటుంబం ఒక జీవితాన్ని నాశనం చేసిన వ్యక్తి సమాజంలో జీవించడానికి యోగ్యుడు కాడని వెంటనే శిక్షలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి ...

● పాడైన రహదారులను పట్టించుకోవాలి ● కోటపల్లి ప్రాజెక్టు కాలువలను బాగు చేయాలి
● పెద్దేముల్ తహసీల్దార్ కు బీజేపీ నాయకుల వినతి

పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 25)ః
పది రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు పంటలు పాడైన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి... పాడైన రోడ్లను వెంటనే బాగుచేయాలి ... కోటపల్లి ప్రాజెక్టు కాలువలను వెంటనే మరమ్మత్తులు చేసి చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందచేయాలి ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాల ంటు సోమ వారం పెద్దేముల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్వో వెంకటేష్ ప్రసాద్‌కు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉప్పరి రమేష్ సమక్ష్యంలో వినతి పత్రం అందచేశా రు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, మండల



అధ్యక్షుడు వీరేషః, జిల్లా కార్యవర్గ సభ్యుడు సంధీఫ్ కుమార్, జిల్లా ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షుడు భూమే నరసింహ, మండల ప్రధాన కార్యదర్శులు శివరాజ్, వెంకటరాంరెడ్డి, జిల్లా నాయకులు హరీష్ గౌడ్, యాదయ్య గౌడ్, రామచంద్రి, మండల నాయ కులు రాజు, అనంతి, ధార్య రాథోడ్, పరిపూర్ణ, రవి, కృష్ణ, మైపాల్, శేఖర్,లక్ష్మన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.రమేష్ కుమార్ మాట్లాడుతూ తాండూ రు -సంగారెడ్డి, తాండూరు -హైద్రాబాద్, తాండూ రు- జహిరాబాద్ ప్రధాన రహదారులు పాడై ప్రయాణికులు, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోక పోవడం సిగ్గు చేటన్నారు. రాత్రి సమయంలో ప్రయాణం చేయడం నరకంగా ఉందన్నారు. పది రోజుల నుండి కురిసి భారీ వర్షాలకు పంటలు పాడై రైతులు లబొదిబో మంటున్న కనీసం పాలకులు, అధికారులు పట్టించు కోక పోవడం ఎంత వరకు న్యాయ మంటున్నారు. సుమారు మూడేళ్ల నుండి వర్షాలకు పంటలు పాడై రైతులు అప్పుల పాలవుతున్నా. ఇప్పటికైన ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు రైతులకు ఇబ్బందులు రాకుండా, ప్రధాన రోడ్లతో పాటు అన్ని రోడ్లను బాగుచేసి సమస్యలు పరిష్కరించాలన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## శాంతియుత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించాలి

● కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ రమేష్ కుమార్.

**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (ఆగస్టు 25):**వినాయక చవితి ఉత్సవాలను అందరం కలిసికట్టుగా శాంతియుత వాతావరణంలో నిర్వహించుకుందామని కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని విజయచంద్ర ఫంక్షన్ హాల్‌లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, హిందూ ఉత్సవ కమిటీ, వివిధ కుల సంఘాల నాయకులు, వినాయక మండపం నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఎస్ఐ రమేష్ కుమార్ మాట్లాడుతూ... వినాయకులను ప్రతిష్టించే మండప నిర్వహకులు చవితి నిమజ్జనం రోజున నిబంధనలు పాటించాలన్నా రు. ఎలాంటి వివాదాలు, ఘర్షణకు తావులేకుండా శాంతియుత వాతావ రణంలో పండగను జరుపుకోవాలన్నారు. అన్ని వర్గాలకు అందరు సహకరిం చి ఐక్యమత్యాన్ని చాటాలన్నారు. ఏదైనా సమాచారం ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంఈఓ హబీబ్ అహ్మద్, చౌడాపూర్ డిప్యూటీ తహసీల్దార్ సిగ్రాన్, ఎఎంసి చైర్మన్ బిఎస్ ఆంజనేయు లు ముదిరాజ్, డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్, దిశా అడ్వైజరీ కమిటీ సభ్యుడు జానకి రామ్ చౌహన్, కుల్కచర్ల, చౌడాపూర్ మండలాల ప్రజా ప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టిపిఓ రాధాకృష్ణారెడ్డి ప్రవర్తనపై ఆగ్రహం - కలెక్టరేట్‌లో ఫిర్యాదు



**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 25):**
మేడ్చల్ పట్టణంలో జరుగుతున్న అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నరేష్ చేసిన ఫిర్యాదు, దీనిపై ప్రచురితమైన వార్తకు సంబంధించి రిపోర్టర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ (టిపిఓ) రాధాకృష్ణారెడ్డి ప్రవర్తనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఫిర్యాదుదారులు, మీడియా ప్రతినిధులపై దుర్భాషలాడటం సరైనది కాదని ప్రజలు విమర్శిస్తున్నారు.
మేడ్చల్-ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేకుండా కొనసాగుతున్న నిర్మాణాలు మున్సిపాలిటీ ఆదాయానికి గండికొడుతున్నాయ ని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అక్రమ కట్టడాలను అరికట్టాల్సిన బాధ్యత ఉన్న టిపిఓ, ఫిర్యాదు చేసేవారిని “మతిస్థిమితం లేని వారు”గా, వార్తను వెలువరించిన విలేఖరిని “తెలివి లేని వారు”గా వ్యాఖ్యానించడం ప్రజల్లో ఆగ్రహానికి దారితీసింది. అతని పనితీరు పట్ల కూడా తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని సోమవారం కలెక్టరేట్ ప్రజావాణిలో అందిన ఫిర్యాదులు తెలియజేస్తున్నాయి.

# ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు వేసి భూమి పూజ చేసిన ఇండ్ల ప్రొసీడింగ్ అందజేస్తున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి

**దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 25)ః** దోమ మండల కేంద్రంలో ఉధన్ రావు పల్లి అనుబంధ గ్రామంలో పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి కృషి వల్ల ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు వేసి ఇండ్ల ప్రొసీడింగ్ లబ్ధిదారులకు అందజేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని భూమి పూజచేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలిశివకుమార్ రెడ్డి, ఎంపీడీవో గ్యామా, పంచాయతీ కార్యదర్శులు, చంద్రశేఖర్, రవికుమార్,పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్రి,మాజీ వైస్ ఎంపీపీ బంగ్లా యాదయ్య గౌడ్,మాజీ సర్పంచ్ రాకొండ చాపల లక్ష్మయ్య, ఇ.మొగులయ్య గౌడ్, గౌస్, జావేద్, బాల్ రెడ్డి,కృష్ణ యాదవ్, నవీన్ రెడ్డి, యాదయ్య గౌడ్, కొల్లూరు రాజు,షబ్బీర్,కాంగ్రెస్ పాలుగోన్నారు.





# వినాయక నిమర్జనంలో డీజే అనుమతులు లేవు...

● రాత్రి 10గటంల వరువాత మంటపాల వద్ద మైకులు బంద్ చేయాలి ● శాంతి యుతంగా పండుగలను జరుపుకోవాలి ● గ్రామాలల్లో నిర్వహించే వినాయకుల వివరాలు పోలీస్‌లకు తెలుపాలి ● తాండూరు రూరల్ సీఐ నగేష్

పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 25)ః వినాయక నిమర్జనంలో డీజే అనుమతులు లేవని, ఎవరైన అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తే మంటపం ఇన్‌చార్జీతో పాటు డీజే యజమానులపై కేసులు చేయడం జరుగుతుందని తాండూరు రూరల్ సీఐ నగేష్ అన్నారు. సోమవారం పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో వినాయక చవితి, మిలాద్ , ఉన్ నబీ పండుగలను పురష్కరించుకోని పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్ అధ్వర్యంలో మండలంలోని అన్ని మతాల వారితో శాంతి కమిటి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్, ఎంపీడీఓ రతన్‌సింగ్‌తో పాటు పలు గ్రామాల కుల పెద్దలు, యువకులు, నాయకులు పాల్గోన్నారు. ఏర్పాటు చేసిన శాంతి సమావేశంలో రూరల్ సీఐ నగేష్ మాట్లాడుతూ నవరాత్రులు సందర్భంగా గ్రామాలల్లో శాంతి భద్రతల పర్యవేక్షణకు గ్రామాలకు ప్రత్యేక పోలీస్ అధికారులను అందుబాటుల్లో ఉంచడం జరిగిందన్నారు. గణేష్ ఉత్సవాలను నిర్వహించే భక్తులు శాంతి భద్రతల దృష్యా ఉత్సవ కమిటి పూర్తి వివరాలు ఆన్‌లైన్ పోర్టర్‌లో నమోదు చేసుకోవాలన్నారు. వినాయక ఉత్సవాల సమయంలో చూపిన ఆసక్తి వినాయకుల నిమర్జనం పూర్తి అయ్యే వరకు వారి భాద్యత ఉంటుందన్నారు. వినాయక నిమర్జనంలో డీజే అనుమతులు ఉండవన్నారు. అనుమతులు లేకుండా డీజేలు ఏర్పాటు చేసే డీజే యజమానితో పాటు మంటపాల ఇన్‌చార్జీలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఆలాగే గ్రామ పెద్దలు, గణేష్ ఉత్సవాల కమీటీల సభ్యులు, యువకులు, వివిధపార్టీల నాయకుల సమక్ష్యంలో వారి విషయాలను తెలసుకున్నారు.రాత్రి 10 గంటల తరువాత మంటపాల వద్ద ఉన్న మైక్‌లను బంద్ చేయాలన్నారు.



పెద్దేముల్‌లో ఏర్పాటు చేసిన వినాయక శాంతి కమిటి సమావేశంలో మాట్లాడుతున్న తాండూరు రూరల్ సీఐ నగేష్

ప్రతిష్టించి నాటి నుండి నిమర్జనం అయ్యే వరకు రాత్రి సమయంలో కమిటి సభ్యులు అక్కడ తప్పకుండా అందుబాటుల్లో ఉండాలన్నారు. విద్యుత్ సమయం లో ఎవరు నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు, యువకులు తదితరులు పాల్గోన్నారు. గ్రామాలల్లో నిర్వహించే వినాయకుల సమాచారంను పోలీసులకు ముందే అందచేయాలన్నారు.



పాల్గోన్న వివిధ గ్రామాల వినాయక సభ్యులు , నాయకులు

# మానవత్వాన్ని చాటుకున్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

● ప్రమాదంలో చిక్కుకున్న వ్యక్తికి అండగా నిలిచిన ఎమ్మెల్యే బుయ్యని ● ఎమ్మెల్యేను ప్రశంచించిన స్థానికులు



**తాండూరు, మేజర్ న్యూస్ :(ఆగస్టు 25)** తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. సోమవారం నాడు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తాండూరు మండల పర్యటనను ముగించుకొని తాండూరు టౌన్ కు వస్తుండగా టౌన్ కు పక్కనే ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై జరిగిన ఒక ప్రమాదంలో ఒక్క వ్యక్తి గాయపడ్డారు. అదే రూట్ లో వస్తున్న ఎమ్మెల్యే బుయ్యని ప్రమాదం జరిగిన సంఘటనను చూసి తన వాహనాన్ని ఆపివేసి, ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని వెంటనే ఆటోలో ఎక్కించి అస్పత్రికి పంపారు. ఎమ్మెల్యే మరి దగ్గర ఉండి ఆటోలో ఆ వ్యక్తి ని ఎక్కించడంతో అక్కడ ఉన్న వారు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రశంశించారు. ఎమ్మెల్యే వెంట యాలల సొసైటీ చెర్మన్ సురేందర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు వాలీబాల్ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయం: ప్రధానోపాధ్యాయుడు రాంచందర్



వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (ఆగస్టు 25):విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించడం అభినందనీయమని సాల్వీడు పాఠశాల ప్రధానో పాధ్యాయుడు రాంచందర్ అన్నారు. కుల్కచర్ల లో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరిగి జోనల్ స్థాయి వాలీబాల్ క్రీడలో అండర్ 14 బాలికల విభాగంలో ద్వితీయ బహుమతి, అండర్ 17 బాలికల విభాగంలో ప్రథమ బహుమతి సాధించిన పాఠశాల విద్యార్థినులను అభినందించారు. మారుమూల ప్రాంతం నుండి జిల్లా స్థాయికి ఎంపికకు కారకుడైన పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు కేశవులు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం స్వయం ప్రకాష్, తులసి నాయక్, వెంకటేష్, రమేష్ కుమార్, ప్రసాద్, సంతోష పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

● డిప్యూటీ తాసిల్దార్ కు అందించిన మెమోరండం
● వికారాబాద్ అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు



డిప్యూటీ తాసిల్దార్‌కు మెమొరండం అందిస్తున్న వడ్ల నందు తదితరులు

**కోటపల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 25 ):** ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ఆరోగ్యారెంటీల హామీలను నెరవేర్చాలని వికారాబాద్ అసెంబ్లీ కోఆర్డినేటర్ దిశా కమిటీ మెంబర్ వడ్ల నందు అన్నారు. సోమవారం కోటపల్లి మండల కేంద్రంలో ఆరు గ్యారంటీలు అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలంటూ ర్యాలీని నిర్వహించి, స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు మండల పార్టీ అధ్యక్షులు శివకుమార్ తో కలిసి మెమొరండం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గడిచిన ఎన్నికలలో ప్రజలకు మాయ మాటలు చెప్పి నమ్మించి ఓట్లు వేసుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. పెన్షన్ దారులకు 4000, వికలాంగుల పెన్షన్ 6000, మహిళా భరోసా కింద 2500, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ఇస్తామని మోసం చేశారు. ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని నేడు కాంగ్రెస్ పార్టీకి కొమ్ముకాస్తున్న వారికే ఇండ్లు ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు. రాజకీయ నాయకులు పార్టీలకు అతీతంగా పేదలను గుర్తించి న్యాయం చేయాలని సూచించారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఇస్తే ఇక ముమ్మందు రాజకీయ నాయకుల భవిష్యత్తు శూన్యమని గుర్తుచేసుకోవాలని అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే అసెంబ్లీ స్పీకర్గా కొనసాగుతున్న గడ్డం ప్రసాద్ కుమార్ ఏరియాలో రోడ్లన్నీ గుంతల మయంగా మారాయని, దాంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురి అవుతున్నారని గుర్తు చేశారు. ప్రధానంగా మారిన రోడ్ల సమస్యను పరిష్కరించి, ఎన్నికలలో ఇచ్చిన హామీలను ప్రజలకు అమలుపరచాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు నరోత్తం రెడ్డి, మండల అధ్యక్షులు శివకుమార్, మాజీ మండల అధ్యక్షులు కృష్ణ కుమార్ యాదవ్, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తలారి రాజు, వెంకట్ చారి, రావిరాల రవి, తుమ్మలి రాజు, అశోక్, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# కమీషన్ నిధులు విడుదల చేయాలని తహసిల్దార్‌కు రేషన్ డీలర్ల వినతి...



తహసిల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న రేషన్ డీలర్లు.

**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (ఆగస్టు 25):** రేషన్ డీలర్లకు పెండింగ్‌లో ఉన్న కమీషన్‌ను వెంటనే విడుదల చేయాలని సోమవారం తహసిల్దార్ మనోహర్ చక్రవర్తికి మండల రేషన్ డీలర్లు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేషన్ డీలర్లకు 5 నెలల నుండి కమీషన్ రావడం లేదని దీంతో ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కమీషన్ డబ్బులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు నర్సింలు, శివకుమార్ గౌడ్, రాములు, మఠం రాజశేఖర్, వేణు, రాము తదితరులు ఉన్నారు.

# నాగులపల్లిలో ముగిసిన శ్రావణ మాసం సమాప్తి : పాల్గోన్న భక్తులు



పెద్దేముల్ మండల నాగులపల్లి గ్రామంలో శ్రావణ మాసం సమాప్తి సందర్భంగా పూజలు చేస్తున్న భక్తులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 25)ః పెద్దేముల్ మండల నాగులపల్లి గ్రామంలో సోమవారం శ్రావణ మాసం సమాప్తిని గ్రామ పెద్దలు, భజన మండలి భక్తులు ఘనంగా నిర్వహించారు.పూరోహితులచే ప్రత్యేక పూజలు చేశారు. అదివారం రాత్రి భజన కార్యక్రమాలు చేసి సోమవారం ఉదయం నుండి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలతో పాటు, ఆంజనేయ స్వామికి చంద్రం సమర్పించారు . ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హజరయ్యారు. పరిసరాలల్లో దేవతలకు పూజలు చేశారు. గ్రామంలో ఆంజనేయ స్వామి పల్లకి సేవ నిర్వహించారు. నాగులపల్లితో పాటు భక్తులు పాల్గోన్నారు. ఆనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పమర్పించి, ఆన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నాగులపల్లితో పాటు రుద్రారం, గోపాల్‌పూర్, బండమీదిపల్లితో పాటు పలు గ్రామాల భక్తులు పల్లకి సేవ కార్యక్రమంలో పాల్గోన్నారు.



భజనలు చేస్తున్న భక్తులు

# డీలర్ల కమీషన్‌ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలి

- ఏ నెల కమీషన్ ఆ నెలల్లో ఇవ్వాలి.
- తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేసిన డీలర్‌లు



పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్‌కు వినతి పత్రం అందచేస్తున్న పెద్దేముల్ మండల డీలర్‌లు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 25)**ః రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న చౌక దుఖాణాల (డీలర్ల) కమీషన్‌లను విడుదల చేయాలంటు సోమవారం పెద్దేముల్ మండల డీలర్ల సంఘం నాయకులు, వివిధ గ్రామాల డీలర్‌లు తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్‌కు వినతి పత్రం అందచేశారు. ఎప్రిల్ నుండి అగష్టు వరకు పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల కమీషన్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వ ఉత్వర్వుల కనుగుణంగా లబ్ధిదారులకు బియ్యం పంపిని చేయడం జరుగుతుందన్నారు.ఏ నెల డీలర్‌ల కమీషన్‌ను ఆ నెలల్లో ఖాతాల్లో జమ చేస్తే ఎంతో బాగుటుందని కోరారు. సమయానికి కమీషన్‌లు రాక , అప్పుల పాలవుతున్నామన్నారు. ప్రతి నెల ఉదయం 7గంటల నుండి 10 గంటల వరకు బియ్యంను లబ్ధిదారులకు పంపిణి చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు డీలర్‌లకు ఇచ్చె కమీషన్‌ను వేరుగా కాకుండా పాత పద్దతిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కమీషన్‌ను ఒకే సారి విడుదల చేసి డీలర్‌ల ఖాతాల్లో జమ అయ్యోల చుడాలని పెద్దేముల్ మండల డీలర్‌ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులతో పాటు తట్టెపల్లి, పెద్దేముల్, ఇందూరు,అడ్కిచెర్ల, జనగాం, హన్మాపూర్,మద నంతపూర్, రుక్మాపూర్,పాషాపూర్, రుద్రాంరం, రెగోండితో పాటు పలు గ్రామాల డీలర్‌లు ఆంజప్ప, నర్సిములు, చందు, నందు, శ్రీనివాస్ , రాందాస్, ముస్తాఫా, భీమ్లా, రాచయ్య ,ఆశం, ప్రవీన్, భారతమ్మతో పాటు పలు గ్రామాల డీలర్‌లు పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్‌కు వినతి పత్రం అందచేశారు.ప్రతి నెల కమీషన్ రాక నానా ఇబ్బందులు తప్పడం లేదన్నారు. వెంటనే స్పందించిన తహసీల్దార్ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతానన్నారు.

# గణేష్ నిమజ్జనం వేడుకలను సమయానుకూలంగా నిర్వహించాలి

- వికారాబాద్ హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు

**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 25)**ః గణేష్ నిమజ్జనం వేడుకలను ఈ ఏడాదైనా సమయానుకూలంగా ఘనంగా నిర్వహించాలని వికారాబాద్ హిందు ఉత్సవ కమిటీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి అధ్యక్షతన వికారాబాద్ శ్రీరామ మందిరంలో ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వికారాబాద్ పట్టణంలో వినాయక నిమజ్జనానికి పూర్వ వైభవం తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. మధ్యాహ్నం రెండు గంటల లోపే న్యూగంజ్ కు చేరుకోని శోభ యాత్రలో పాల్గొనాలని కోరారు. శోభయాత్రలో నిర్వహించే సంస్కృతిక కార్యక్రమాలను తిలకించేందుకు అనేక గ్రామాల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలి వస్తారు. అలాంటి వారిని అలరించడానికి మీమీ వినాయకులను కనీసం మధ్యాహ్నం 3 గంటల లోపైన రోడ్లపైకి వచ్చేలా చూసుకోవాలని కోరారు. నిర్వాహకులు గణేష్ ఉత్సవ కమిటీ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు. వినాయక విగ్రహాలను ప్రతిష్టిస్తున్న మండపాల నిర్వాహకులు అందరూ ఈనెల 31న వికారాబాద్ శ్రీరామ మందిరంలో నిర్వహించే హిందూ ఉత్సవ కమిటీ సమావేశానికి హాజరు కావాలని తెలిపారు. ఈ సమావేశంలో హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి, హిందూ ఉత్సవ కమిటీ కన్వీనర్ కృష్ణ పంతులు, గౌరవ అధ్యక్షులు చిగుళ్లపల్లి రమేష్ కుమార్, విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు ప్రశాంత్, ఉత్సవ కమిటీ సభ్యులు కేపీ రాజు, గిరిధర్ రెడ్డి, టి.రాజు, విద్యాసాగర్, శ్రీకాంత్, ఎల్కంటి సత్యనారాయణ, సాయి కృష్ణ, పోకల సతీష్, మల్లికార్జున గౌడ్, హుండేకారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు

# కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 25)**ః మెట్టుగడ్డ (గోట్లచెల్క) తండా ప్రాథమిక పాఠశాలలో పేద విద్యార్థులకు దాత చందర్ సహకారంతో టై,బెల్ట్, ఐడి కార్డ్, షూస్ పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని దోమ మండల విద్యాధికారి వెంకట్, కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లాల్యా నాయక్ అన్నారు. సోమవారం దోమ మండల పరిధిలోని మెట్టుగడ్డ (గోట్లచెల్క)తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టై,బెల్ట్, ఐడి కార్డ్, మరియు షూస్, యూనిఫాం, దాత సహకారంతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేద విద్యార్థులకు తండా యువకుడు చందర్‌ని అభినందించారు. విద్యాధికారి మాట్లాడుతూ పేద విద్యార్థులకు దాతలు ముందుండాలన్నారు. తదనంతరందాతని శాలువాతో సన్మానించారు. పాఠశాలలో పలు రికార్డులను విద్యార్థుల సామర్ధ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు తెలియజేశారు. అనంతరం పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు రాకేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆనంద్,తాండ పెద్దలు చందర్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.






విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మండల విద్యాధికారివెంకట్, దాత చందర్ మరియు ఉపాధ్యాయులు

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు
# గుడ్‌న్యూస్.. అకౌంట్‌లోకి డబ్బులు



**యాలాల మేజర్ న్యూస్:(ఆగస్టు 25)** ఇదిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రతి సోమవారం గుడ్‌న్యూస్..బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు యాలాల కేంద్రానికి చెందిన ఎరుకలి అనిత,ఎరుకలి మణెమ్మ,మెరుగు యాదమ్మకు మొదటి విడత 1లక్ష రూ "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి లబ్ధిదారునికి సోమవారం నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి జమ చేశారు,తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి యాలాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి
### తాండూరు రూరల్ సిఐ నగేష్




**యాలాల మేజర్ న్యూస్:(ఆగస్టు 25)** అన్ని వర్గాల ప్రజలు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సమస్వయంతో వ్యవహరించి హిందువులు గణేష్ ఉత్సవాలను, ముస్లింలు ఉన్ నబీ పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని తాండూరు రూరల్ సిఐ నగేష్ అన్నారు.సోమవారం పోలీస్ స్టేషన్ ఆవరణంలో అఖిలపక్ష పార్టీలు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,మత పెద్దలతో నిర్వహించిన శాంతి సమావేశంలో పాల్గొని మాట్లాడారు,వినాయక చవితి ప్రారంభం మొదలుకొని గణేష్ ఉత్సవాలు ముగిసే వరకు ప్రజలు సంయమనంతో వ్యవహరించాలన్నారు.నిమజ్జన ఊరేగింపు ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో యాలాల ఎస్ఐ విఠల్ పోలీస్ సిబ్బంది మత పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి వలసలు
### హైదరాబాద్‌లో మాజీఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో చేరికలు....



**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (ఆగస్టు 25):** బొంరాస్ పేట్ మండల పరిధిలోని మెట్లు కుంట, గ్రామపంచాయతీ, బురి తండ, మైసమ్మ గడ్డ తండా, భోజన గడ్డ తండా వాసులు సోమవారం నాడు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో భారీగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని సాధనంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... పార్టీలో కష్టపడే వాళ్లకు ఎలమ గుర్తింపు ఉంటుందని అన్నారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు భిఆర్ఎస్ పార్టీ అండ ఉంటుందని,వచ్చేనెల స్థానిక సంస్థ ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నరసింహ నాయక్, మాజీ సర్పంచ్ రవి నాయక్, హరిలాల్ నాయక్, అలమయ గౌడ్, పాలేపల్లి అనంతయ్య, కావాలి అంజిల య్యా, సలీం, శివరామకృష్ణ,దౌల్తాబాద్ మాజీ జెడ్పిటిసి కోట్ల మైపాల్ ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు నెహ్రూ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# "విద్యార్థులు కొత్త టెక్నాలజీలలో నైపుణ్యం పెంపొందించాలి"

● జేఎన్‌టీయూహెచ్ డైరెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి ● హెూలీ మేరీ ఇంజనీరింగ్‌లో అంగరంగ వైభవంగా గ్రాడ్యుయేషన్ డే ● "నైతిక విలువలతో సమాజానికి సేవ చేయాలి" - చైర్మన్ అరవింద వరప్రసాద్ రెడ్డి



**కీసర, మేజర్ న్యూస్ (ఆగస్టు 25):** మేడ్చల్ జిల్లా కీసర మండలం భోగారం గ్రామంలోని హెూలీ మేరీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (అటానమస్) లో సోమవారం "గ్రాడ్యుయేషన్ డే" వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్‌టీయూహెచ్ డైరెక్టర్ డా. కె. విజయకుమార్ రెడ్డి (ప్రొఫెసర్, మెకానికల్ ఇంజనీరింగ్) హాజరయ్యారు. ఆయనకు కళాశాల విద్యార్థులు పోలీస్ బ్యాండ్, ఎన్సీసీ గౌరవ వందనంతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమాన్ని కళాశాల ఫౌండర్–చైర్మన్ డా. అరవింద వరప్రసాద్ రెడ్డి గౌరవ వందనంతో ప్రారంభించారు.

ఈ సందర్భంగా సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన రామోజి శివాని (గ్రేడ్ 9.12 పాయింట్లు) కళాశాల టాపర్‌గా నిలిచి గోల్డ్ మెడల్, నగదు బహుమతి అందుకుంది. అలాగే కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన కృష్ణ (గ్రేడ్ 9.09 పాయింట్లు) రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్, నగదు బహుమతి అందుకున్నాడు. మొత్తం 286 మంది విద్యార్థులు సర్టిఫికట్లు పొందగా, వారిలో 47 మంది డిస్టింక్షన్ సాధించారు. అదేవిధంగా 8 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్, 8 మంది విద్యార్థులు సిల్వర్ మెడల్స్ అందుకున్నారు.





ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ముఖ్య అతిథి డా. కె. విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ – "విద్యార్థులు కొత్త టెక్నాలజీలలో నైపుణ్యం పెంపొందించుకోవాలి. సమాజ అభివృద్ధికి తోడ్పడేలా తమ ప్రతిభను వినియోగించుకోవాలి. తల్లిదండ్రుల ఆశయాలకు తగినట్టుగా నడుచుకు ంటూ, మంచి అవకాశాలు సాధించాలి" అని సూచించారు. ఫౌండర్–చైర్మన్ డా. అరవింద వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ – "విద్యార్థులు తమ ప్రతిభతో సమాజానికి ఉపయోగపడేలా ముందుకు సాగాలి. విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ కూడా జీవితంలో ఎంతో ముఖ్యమని గుర్తుంచుకోవాలి" అని అన్నారు.

ఈ సందర్భంగా ఫౌండర్–సెక్రటరీ డా. విజయసారథి రెడ్డి, చైర్మన్ డా. అరిమింద సిద్ధార్థరెడ్డి తో కలిసి విద్యార్థులకు సర్టిఫికట్లు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. జె.వి.వి. సుబ్రహ్మణ్యం అకడమిక్ రిపోర్టును చదివి వినిపించారు. డీన్ డా. పి. చంద్రశేఖర్, ఎగ్జామినేషన్ కంట్రోలర్ రాధా కృష్ణ, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఏవో, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గుంతల మయంగా యాలాల - లక్ష్మీనారాయణపూర్ రోడ్లు..

స్థానిక సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్వో కార్యాలయం వరకు బిజెపి పాదయాత్ర



ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పిస్తున్న బిజెపి మండల అధ్యక్షుడు శివకుమార్

యాలాల మేజర్ న్యూస్:(ఆగస్టు 25) లక్ష్మీనారాయణపూర్ నుంచి యాలాల కేంద్రం వరకు ఉన్న ప్రధాన రోడ్డు ఎన్నో నెలల తరబడి గుంతల మయమైన పట్టించుకునే నాథుడే లేదు.ప్రయాణికులు,ద్విచక్ర వాహనదారులు అనేకసార్లు గుంతలు కనిపించక కిందపడి గాయాలపాలై ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి.స్థానిక సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేపీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ దేవనూర్ ఆకుల శివకుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోనీ భారతీయ జనతా పార్టీ కార్యాలయం నుండి పాదయాత్రతో ర్యాలీగా ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకొని ఎమ్మార్వో వెంకటస్వామికి సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు,ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులు జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్ మాజీ మండల అధ్యక్షులు జంగం యాదగిరి మండల ప్రధాన కార్యదర్శి రమేష్ మండల ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి మాజీ ఎంపిటీసీ నర్సింలు ఉప సర్పంచ్ మాజీ రాజు జి చంద్రయ్య శ్రీనివాస్ కిసాన్ మోర్చ అధ్యక్షులు దస్తప్ప మల్లేశం ఎస్టి మోక్ష కిషన్ నాయక్ యువ నాయకులు కాశీనాథ్ మధు మోడీ బోనప్ప ఉదయ్ కుమార్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కొరత తీర్చాలి: మాజీ ఎమ్మెల్యే ఆనంద్

**మోమిన్ పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు25):** రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరతను తీర్చాలని మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మోమిన్ పేట్ మండల కేంద్రంలో పిఎసిఎస్ కార్యాలయం వద్ద యూరియా కోసం క్యూ లైన్‌లలో ఇబ్బంది పడుతున్న రైతులను అడిగి తెలుసుకున్నారు.మండల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరతను తీర్చేలా ప్రభుత్వానికి మేలుకొలుపు అయ్యేలా చూడాలని కోరుతూ వినతి పత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో ప్రతీ సీజన్ లో అధికారులతో సమీక్షలు చేస్తూ విత్తనాలు, ఎరువులు, కరెంట్ మరియు ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారన్నారు. రైతులు తమ పొలం పనులను సైతం పక్కనపెట్టి యూరియా కోసం రోడ్ ఎక్కుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.యూరియా లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే, యూరియా కొరత లేదని అధికారులు తప్పుడు ప్రకటనలు చేస్తూ రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు యూరియా కోసం పడుతున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఎరువుల కొరత తీర్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, శ్రీనివాస్ రెడ్డి, సత్తిరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు బిచ్చన్న, మల్లేశం,మానేయ్య, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనారాయణ చెరువు వద్ద వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ పద్మజ



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఆగస్టు, 25):**
వినాయక నిమజ్జనం ఏర్పాట్లు సజావుగా సాగాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని మల్కాజిగిరి డిసిపి పద్మజ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎదులాబాదులోని లక్ష్మీనారాయణ చెరువును సోమవారం ఆమె పోలీస్ అధికారులతో సందర్శించి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఏసిపి చక్రపాణి, సీఐ బాలస్వామి, రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకోని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి - డిసిపి పద్మజ



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 25) : విద్యార్థులు పాఠశాలలో పూర్తి స్థాయిలో ఉన్న మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మల్కాజిగిరి డిసిపి ప్రద్మజ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి ప్రతాప్ సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఎం శ్రీ ద్వారా ఏర్పాటు చేసిన సైన్ ల్యాబ్, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్ ను సోమవారం ప్రధానోపాధ్యాయుడు రవి కుమార్ ఆధ్వర్యంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డిలతో కలసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ మేరకు సైన్ ల్యాబ్లో సైన్ పరికరాలను, కంప్యూటర్ ల్యాబ్లో విద్యార్థుల నేర్చుకునే విధానాన్ని పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ క్రమ శిక్షణతో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా వినాలని, విన్నప్పుడే పాఠ్యాంశాల పట్ల నైపుణ్యత పెంపొందించుకోగలరని అన్నారు. అంతకు ముందు సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలను కార్పోరేట్ హంగులతో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బద్దం కుమార్, కందుల కుమార్, మాజీ ఉపసర్పంచ్ అబేదా భేగం, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## "ఇందిరమ్మ ఇళ్ల" నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ ఆగస్టు 25:**
తాండూరు మండలం గోనూరు గ్రామంలో పార్వతమ్మ విఠలమ్మ నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లనిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సోమవారం మండల పరిధిలోని కోనూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు నిరుపేదల ఇంటికల నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఇంటిలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అందేలా కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు కు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామచంద్రారెడ్డి రవి గౌడ్ శ్రీనివాస్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# డిస్టిలరీని తనిఖీ చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు




మందు ప్యాకింగ్‌విధాన్ని పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి



ప్యాక్టరీను పరిశీలిస్తున్న దృశ్యం.

పూడూర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 25)ః వికారాబాద్ జిల్లా పూడూరు మండలం కంకల్ గ్రామంలో బృందావనం స్పిరిట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డిస్టిలరీస్ ని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారము తనిఖీ చేశారు. హోల్డింగ్ ట్యాంక్స్, బ్లెండింగ్ యూనిట్, బాటిల్ ఫిల్లింగ్, సీసీ కెమెరాలు లు కమాండ్ కంట్రోల్ సెంటర్ తో అనుసంధానం, ట్రాక్ అండ్ ట్రేస్ సిస్టం ను క్షుణ్ణంగా పరిశీలించారు. మద్యం తయారీ, ఉత్పత్తి, సరఫరా, లేబ్లింగ్, మద్యం తయారీకి చెందిన ముడి సరుకు, ఇతర సాంకేతికపరమైన తదితర అంశాలపై పూర్తి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మద్యం తయారీ, విక్రయాల్లో ప్రభుత్వ నియమావళిని కచ్చితంగా పాటించాలని, పర్యావరణానికి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కంపెనీ యాజమాన్యానికి ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. నిబంధనలకు అనుగుణంగా మద్యం తయ్యారీ చేస్తున్నరా లేదా అనే విషయాలు ఆరా తీసేందుకే కంపెనీలో ఆకస్మిక తనిఖీలు చేశామని రికార్డులు కూడా పరిశీలించామని అన్నారు. డిస్టిలరీలు, బేవరేజ్ లో లిక్కర్ తయారీకి ముడి సరుకు దగ్గర నుంచి బాటిల్ బయట వచ్చే వరకు అబ్కారీ శాఖ అధికారుల పర్యవేక్షణ ఎలా ఉంది మద్యాన్ని భర్తీ చేసే క్రమంలో లేబ్లింగ్ ఎలా చేస్తున్నారు. ముడి సరుకు, ఉత్పత్తి అవుతున్న మద్యం, అక్కడ నుంచి డిపోలకు సరఫరా అవుతున్న లిక్కర్ రికార్డులను పరిశీలించినట్లు వెల్లడించారు . ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయభాస్కర్, అసిస్టెంట్ కమిషనర్ డి శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య యూత్ ఆధ్వర్యంలో జరుగు వినాయక పూజకు ఎంపి, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలకు ఆహ్వానం






**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 25):** పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలో సూర్య యూత్ ఆధ్వర్యంలో మొదటి రోజు వినాయక చవితి ప్రత్యేక పూజలకు యూత్ అధ్యక్షుడు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపి ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిలను సోమవారం కలసి ఆహ్వాన పత్రికను అందించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, నాయకులు నల్లవెల్లి శేఖర్, కందుల కుమార్, బద్దం జగన్ మోహన్ రెడ్డి, బాత్కుల శ్రీకాంత్ గౌడ్, లోకేష్ రెడ్డి, యంజాల శివ, అల్వాల శాండీ, ధర్నబోయిన విశ్వ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రాజధానిలో చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు

# మద్దతుగా ఉన్న బీసీ సంఘం నేతలు

- ఆర్. కృష్ణయ్య దీక్షకు పూర్తి మద్దతు
- రిజర్వేషన్స్ అమలు అయ్యే వరకు పోరాడుదాం
- బీసీ సంఘం నేత రాజ్ కుమార్ వెల్లడి



తాండూరు నుండి బయలు దేరిన బీసీ నేతలు.



ఆర్. కృష్ణయ్యకు మద్దతుగా నిలిచిన రాజ్ కుమార్.

**తాండూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 25):** తెలంగాణ రాష్ట్ర స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు అమలు అయ్యేవరకు పోరాడుదమని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ అన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను సాదనే లక్ష్యంగా సోమవారం నాడు హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య చేస్తున్న సత్యగ్రహ దీక్షకు జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ బిసి రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ సుకుర్ ఆధ్వర్యంలో పలువురు బిసి నాయకులు హైదరాబాద్ కు బయలుదేరారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ.... బీసీల 42 శాతం రిజర్వేషన్ బిల్లులు అమలు సామాజిక న్యాయానికి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడతాయని రాష్ట్ర ప్రభుత్వం ఆర్టికల్ 246 కింద తన అధికారాలను వినియోగించుకొని అసెంబ్లీలో చట్టం పాస్ చేయాలని రాష్ట్రంలో 14 బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీ బిల్లుకై 42 శాతం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ఆర్. కృష్ణ య్య చేపట్టిన సత్యాగ్రహ దీక్ష దగ్గరకు చేరుకొని రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బీసీ నేతలు మద్దతుగా నిలిచారు. ఈ దీక్ష లో పాల్గొని సంఘీ భావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బిట్టు వెంకటేష్ ,పవన్ కుమార్, సత్తార్ ,శ్రీశైలం ,వివేక్, మల్లేశం, జి షాన్, గోపాలకృష్ణ యాదవ్ ,రాఘవేంద్ర చారి, వన్నచెడ్ రాములు ,మహబూబ్ మియా,గౌరీ తిప్పన్న ,సంపత్ కుమార్ ,మహమ్మద్ లియాకత్, వడ్డే పరశురాం,బొంకూరు విగ్నేష్ ,జహంగీర్,భాష, చాకలి గుండప్ప,చంద్రవంచ సురేష్,కాశప్ప, తదితరులు ఉన్నారు.

# ప్రజావాణికి 130 ఫిర్యాదులు



ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 25)**ః ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనిజిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 130 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుధీర్ ట్రైనీ కలెక్టర్ హార్స్ చౌదరి, డిఆర్ఓ మంగ్లీ లాల్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 9వ జాతీయ స్థాయి జూనియర్ లగోరి ఛాంపియన్షిప్ తెలంగాణ పురుషులు, మహిళా ఆటలో ద్వితీయ స్థానం




**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 25)**ః మహారాష్ట్ర రాష్ట్రంలో చిప్లను నగరంలో గత మూడు రోజులుగా ఆగస్టు 22,23,24 తేదీలో నడిచిన లగోరి ఆటల్లో దేశం మొత్తం 22 రాష్ట్రాలు పాల్గొనగా అందులో తెలంగాణ రాష్ట్రం నుండి పురుషుల విభాగం, మహిళా విభాగం నుండి పాల్గొనడం జరిగింది. స్త్రీ పురుషుల విభాగంలో జాతీయస్థాయిలో ద్వితీయ స్థానంలో గెలుపొందడం జరిగింది. క్రీడాకారులకు ఎంకరేజ్ చేసిన వారిలో తెలంగాణ రాష్ట్ర లగోరి అసోసియేషన్ కార్యదర్శి పి.నవీన్ కుమార్ తెలంగాణ రాష్ట్ర లగోరి అసోసియేషన్ హెడ్ కోచ్ రిష్రి,ఎం విశాల్ కే. సచిన్,మహిళా విభాగం నుండి మహిళా నవనీత ఉన్నారు.

# ఘనంగా శ్రీ రామలింగేశ్వర స్వామి పల్లకి సేవ

**-స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ ఆగస్టు 25 :-** తాండూర్ మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామంలో శ్రావణమాసం భజన సమప్తి కార్యక్రమాన్ని పురస్కరించుకొని శ్రీరామలింగేశ్వర స్వామి వారి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ ఉత్సవాలకు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భగవంతుని దర్శించుకున్నారు. శ్రావణమాస సమాప్తి ఆరాదన కార్యక్రమములు భజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భజన మండలి సభ్యులు, గ్రామ పెద్దలు ఆలయం కొచ్చిన భక్తులకు అన్నదాన, ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉత్తమ్ చందు, నర్సయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ భాస్కర్ రెడ్డి,గౌతాపూర్ రాజు రెడ్డి, స్థానిక గ్రామ పెద్దలు విజయ్ కుమార్, నర్సిములు, కిషోర్ గౌడ్, గోపాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, భజన మండలి సభ్యులు, మహిళ భక్తులు యువజన ప్రతినిధులు పాల్గొన్నారు.